ప్రజాశక్తి
మంగళవారం 27 మే 2025

ఉత్తమ ఫలితాలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి -పాడేరు:రానున్న విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాదనకు ఇప్పటినుండే సూక్ష్మ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం స్ధానిక కాఫీ హౌస్ లో ఐటిడిఎ ఆధ్వర్యంలో జరిగిన ఎటిడబ్ల్యుఓలు, ప్రదాపోధ్యాయుల వర్క్ షాప్ లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి ఫలితాలు అసంతృప్తిగా ఉన్నాయని, తదుపరి ఏడాదికి ఇప్పటి నుండే పక్కా ప్రణాళికతో విద్యార్ధులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల వారీగా, ఫలితాల్లో వెనుక బాటును గుర్తించి ఆయా సబ్జెక్టుల వారీగా వెనుకబాటుకు కారణాలను విశ్లేషించి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జూన్ 03 నుండి పదవ తేదీలోగా విద్యార్థులు బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి గ్యాప్‌లను గుర్తించాలని, విద్యార్ధుల లెర్నింగ్ స్కిల్స్ మెరుగు పరహాలని, ఉపాధ్యాయుల భోధన స్కిల్స్ మెరుగు పర్చుకోవాలని సూచించారు.ఈ వర్క్ షాప్ లో జేసి, ఐటిడిఎ ఇంచార్జ్ పిఒ అభిషేక్ గౌడ, గిరిజన సంక్షేమ డిడి ఎల్. రజని, డిఇఓ పి.బ్రహ్మాజీరావు పాల్గొన్నారు.

శత శాతం ఉద్యోగాలు ఆదివాసీలతోనే భర్తీ చేయాలి

-స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలి- కొనసాగిన దీక్షలు, నిరసనలు

రంపచోడవరంలో చేపడుతున్న దీక్షలు

ప్రజాశక్తి - రంపచోడవరం : ఆదివాసిలకు ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని ఆదివాసి జేఏసీ కోర్ కమిటీ సభ్యులు కంగాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఐటిడిఎ ఎదుట 12వ రోజు నిర్వహిస్తున్న దీక్షలు కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బందపల్లి, తాటివాడ మాజీ ఎంపిటిసి కారం బాపన్నదొర మాట్లాడుతూ 2025 మెగా డిఎస్‌సి నుండి ఏజెన్సీ ప్రాంత ఆదివాసి టీచర్ పోస్టులు మినహాయించి, తక్షణమే 100 శాతం స్థానిక ఆదివాసి పట్టభద్రులతోనే భర్తీ చేసేందుకు ఆదివాసి ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని తక్షణమే (టిఎసి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి సభ్యులతో కమిటితో తక్షణమే తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని, జిఒ 3కు చట్టబద్ధత కల్పించాలని, ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు తక్షణమే మంజూరు చేయాలని మొదలైన సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలకు బందపల్లి, తాటివాడ పంచాయితీల ఉద్యోగులు, నిరుద్యోగులు, మాజీ సర్పంచ్, గ్రామస్తులు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. మాజీ సర్పంచ్ కారం సింహాచలం దొర మాట్లాడుతూ, ఆదివాసీ నిరుద్యోగ పట్టభద్రుల భవిష్యత్తును కాపాడాలని టిఎసి కమిటీసభ్యులు, ప్రజాప్రతినిధులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చోడివెంకటేశ్వర్లుదొర, కారం వెంకటేశ్వర్లు దొర, కారంఅబ్బాయిదొర, అన్నిక ఎర్రచిన్ని, కారం చిన్నవెంకటేశ్వర్లు దొర, ఆదివాసీ రాష్ట్ర వైస్‌చైర్మన్ శేఖర్, కారం రామన్నదొర, పోడియం శ్రీను వాసుదొర, పొడియం పండు దొర పాల్గొన్నారు.

చింతూరు : ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు 100 శాతం ఉపాధి అవకాశాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ 3 విడుదల చేయాలని మండల కమిటి సభ్యులు మొట్టం రాజయ్య, పట్రా రమేష్, తుమ్మల శాఖ కార్యదర్శి సోడి లెనిన్ వేక గోవింద సచివాలయంలో కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివాసీలకు 2020లో రద్దయిన జిఒ 3 అధికారంలోకి వస్తే అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మెగా డిఎస్‌సి ఆదివాసీలకు మినహాయించి ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వాలని, స్థానిక ఆదివాసీలకు శతశాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరించాలన్నారు. స్థానిక నిరుద్యోగులు తుమ్మల సచివాలయాన్ని ముట్టడించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోడి దుర్గారావు, సోడి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శతశాతం ఉద్యోగాలు కల్పించాలి

ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నిరుద్యోగులకు శతశాతం అవకాశాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ విడుదల చేయాలని సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సచివాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు సీసం సురేష్. పోడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివాసులకు శతశాతం ఉద్యోగ ఉపాధి రిజర్వేషన్ కల్పించే విధంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.సచివాలయ ఇన్చార్జికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు సవలం కన్నయ్య, నాయకులు పాండు సుబ్బారావు, పాండు నాగార్జున్, కూర భీమయ్య, కనితి సమ్మయ్య పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి ఆధ్వర్యంలో 13 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటిడిఎల వద్ద రిలే నిరాహార దీక్షలతో అవిశ్రాంత ఉద్యమాన్ని కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి ఉద్యమాలకు ఆల్‌ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సోమవారం సెంట్రల్ ఆర్గనైజర్



కూనవరంలో...

చింతూరులో వినతిపత్రాన్ని ఇస్తున్న నాయకులు

కామ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మడివి నెహ్రూ, ప్రధాన కార్యదర్శి, కారం దారయ్య, జిల్లా సహాయ కార్యదర్శి సోంది ప్రసాద్, చింతూరు ఐటిడిఎ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతూరు ఐటిడిఎ పిఒ అపూర్వ భరత్‌ను కలిశారు. మడివి నెహ్రూ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన హక్కులను రాజ్యాంగబద్ధంగా సాధించుకునేందుకు ఆదివాసి నవతరం పిడికిలి బిగించిందన్నారు. టిఎసి సభ్యులు ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ, వెంటనే సమావేశమై ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని రూపొందించి. మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ నేతృత్వంలో ఎటపాక మండల చైర్మన్ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించారు. విఆర్‌పురం జెడ్‌పిటిసి వాల్ల రంగారెడ్డి, మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, చింతరేగుపల్లి పెసా కమిటి ఉపాధ్యక్షులు కోటం జయరాజు, ఎఎస్‌పి సీనియర్ నాయకులు సున్నం కన్నారావు దంపతులు సందర్శించారు. దీక్షల్లో మడివి సాయి, సోడి అర్జున్, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

కూనవరం: ఆదివాసిలకు ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని మండలంలోని పెద్దార్కూర్ సచివాలయంలో విఆర్‌ఒ రాజారావుకి సిపిఎం మండల కార్యదర్శి బాబు బోర్రయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిఒ నంబర్ 3 ను చట్టబద్ధత కల్పించి, గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పాయం సీతారామయ్య, మండల కమిటి సభ్యులు మాజీ (ఎంపిటిసి) పాయం సత్యనారాయణ, శ్రీరాములు, చిచ్చాడి ప్రసాద్,పండు, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర

ప్రజాశక్తి-పాడేరు టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచార ఆర్భాటాలు మాని ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధర్మాన పడాల్, పొద్దు బాలదేవ్ తో కలిసి మాట్లాడుతూ ప్రధాని ఆధ్వర్యంలో ఆదివారం ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంల సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదివాసీల అభివృద్ధిపై చేసిన ప్రకటన వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. ముఖ్యంగా దుర్బల గిరిజన సమూహాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను పెంపొందించడానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని, ప్రచార, ఆర్భాటాలకు పోయి వాస్తవాలకు భిన్నంగా ప్రకటనలు చేయడం సరికాదన్నారు. పిఎం జన్ మన్ యోజన పథకం కింద పివిటిజిలకు గృహ నిర్మాణానికి రూ.10 లక్షలు, అంత్యోదయ కార్డులు మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు. పివిటిజిల ఆవాసాలకు సురక్షితమైన గృహ నిర్మాణం, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, టెలికాం కనెక్టివిటీ, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు వంటి ముఖ్యమైన సౌకర్యాలను అందించాలన్నారు. షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నిధులు సరిపోక పివిటిసిలకు మంజూరైన గృహాల నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయన్నారు. మన్యం ప్రాంతాన్ని డోలీ మోతల రహితంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించి ఏడాది కావస్తున్నా నేటికీ 1500 గిరిజన గ్రామాల్లో మట్టిరోడ్డూ లేని పివిటిజి గ్రామాలున్నాయన్నారు. గర్భిణీలకు హాస్పిటల్ కు తరలించేందుకు అంబులెన్స్ రాలేని పివిటిజి గ్రామాలున్నాయని పిఎం జన్ మన్ యోజన పథకం నిధులతో ఎందుకు రోడ్లు వేయడం లేదని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో రహదారులు, మంచినీటి సౌకర్యాలు లేని ప్రాంతాల్లో పిఎం జన్ మన్ యోజన పథకం ద్వారా నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న సురేంద్ర

విసతులు స్వీకరిస్తున్న ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం

పిజిఆర్ఎస్‌కు 40 వినతులు

ప్రజాశక్తి - రంపచోడవరం : ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన వినతులు, వ్యక్తిగత సమస్యలకు పరిష్కారం చూపడం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం ఐటిడిఎ సమావేశ భవనంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కారవేదిక (గ్రీవెన్స్) నిర్వహించారు. రంపచోడవరం పిఒతో పాటు ఎపిఒ జనరల్ డిఎన్వి రమణ, నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ ఈ వారం 40 వినతులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ యం.రుక్మాండయ్య, రంపచోడవరం పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, డిఎల్‌డిఒ కె.కోటేశ్వరరావు, ఉపాధి హామీ పథకం. ఎపిడి బి.సత్యనారాయణ, జిసిసి డివిజనల్ మేనేజర్ పార్వతీశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, రవికుమార్, గాబ్రియేలు, పిఎఒ ఎల్.రాంబాబు, ఎడిఎ కె.సావిత్రి, వెలుగు ఎపిడి డేగలయ్య, ఎడియం హెచ్ఒ జి.శిరీష, డిఎంఒ జ్ఞానశ్రీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి.వెంకటరమణ, చైతన్య, సాయిసతీష్, సుబ్బారావు, మల్లిఖార్జునరావు, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, సబ్‌కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి రమణి, డిడి కార్యాలయం సూపరింటెండెంట్ బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - మోతుగూడెం : జిల్లాలోని ఎపి జెన్‌కొ ఎగువ, దిగువ సీలేరు నందు కాంట్రాక్టర్లు దినసరి కూలీలు, కార్మికులకు ఎపి జెన్‌కొ సూచించిన ఎస్ఎస్ఆర్ రేట్లు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతా రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎస్ఎస్ఆర్ రేట్లు సూచించినా వారు అమలు చేయడం లేదన్నారు. సదరు కాంట్రాక్టర్లు తక్కువ ధరకు టెండర్లు కోట్ చేసి అమాయకులైన గిరిజనులకు దినసరి వేతనం రూ.300 నుంచి రూ.350 చెల్లిస్తున్నారని, ఇక్కడ నివసిస్తున్న గిరిజనులకు బతకడానికి గత్యంతరం లేకపోవడంతో అదే ఆసరాగా తీసుకున్న కాంట్రాక్టర్లు వారితో పని చేయించుకుంటూ వారి శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎపి జెన్‌కో నిబంధనల ప్రకారం ఎఇ స్థాయి నుండి ప్రతి దినసరి కార్మికులకు ఎస్ఎస్ఆర్ రేట్లు ప్రకారం బట్వాడా చేయాలి. ఎపి జెన్‌కో సంస్థలో అద్దె ప్రాతిపాదనపై ఉన్న వాహనాలను నడుపుతున్న డ్రైవర్లు కూడా ఇదే విధంగా శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. వారికి కూడా సుప్రీంకోర్టు సూచన చేసిన విధంగా నెలసరి వేతనం రూ.26,000 ఇవ్వాలని రాంబాబు డిమాండ్ చేశారు. అన్ని ప్రజాసంఘాలను కలుపుకుని దశలవారీగా ఆందోళన చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలి

ప్రజాశక్తి-కొయ్యూరు : కొయ్యూరు మండలం బూదరాళ్ల నుంచి జికెవీధి మండలం పెదవలస వెళ్లే రహదారి మధ్యలో బొంతువలస ఘాట్‌రోడ్డులో సోమవారం ఓ లారీ అడ్డంగా నిలిచిపోయింది. ఆ మార్గంలో వెళుతున్న లారీ రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల అడ్డంగా ఆగిపోయింది. దీంతో ద్విచక్ర వాహనాలు తప్ప ఆటోలు, కార్లు రాకపోకలు సాగించడానికి అవకాశం లేకుండా పోయింది. తక్షణమే భారీ వాహనాన్ని తొలగించాలని, ప్రమాదకరమైన ఘాట్‌రోడ్డులో భారీ వాహనాలను నిషేధించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు మధ్యన నిలిచిపోయిన లారీ

ముగిసిన టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి - విఆర్‌పురం : మండలంలో విఆర్‌పురం జడ్పీహెచ్ఎస్ సోములగూడెం సున్నవారిగూడెం కెజిబివి రేఖపల్లి పాఠశాలలో పదో తరగతి ఫెయిల్ అయిన నాలుగు పాఠశాలలకు సంబంధించి విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు విఆర్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ముగిశాయి. మే 19 నుండి 26 వరకు జరిగిన పరీక్షల్లో తెలుగు 22 మంది, హిందీ 22 మంది ఇంగ్లీష్ 22 మంది, మాథ్స్ 126 మంది, సైన్స్ 123 మంది, సోషల్ 71 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఎంఈఓ 2 చిచ్చడి బాబురావు తెలిపారు.

కనకదుర్గమ్మ ఆలయంలో చోరీ

ప్రజాశక్తి - మోతుగూడెం : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం, మోతుగూడెం పరిధిలో ఫోర్ బై గ్రామంలో కనకదుర్గ అమ్మవారి ఆలయంలో చోరీ జరిగింది. సోమవారం సాయంత్రం ఆలయ నిర్వాహకులు పూజలు నిమిత్తం వెళ్లి చూడగా చోరి జరిగినట్టు గమనించారు. దుండగుడు ప్రధాన ద్వారం వద్ద గేట్‌కు ఉన్న చైన్ కట్‌చేసి, లోపల ఉన్న హుండీ తాళాన్ని పగలగొట్టి నగదు చోరీ చేసినట్టు తెలుస్తోంది. గతంలో ఇదే ఆలయంలో మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, రెండున్నర తులాల వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. అప్పట్లో ఆలయ కమిటి సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.

మ్యూజియం వద్ద పర్యాటకులు

అరకులోయలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-అరకులోయ:పర్యాటక కేంద్రమైన అరకు లోయలో ఎట్టకేలకు సోమవారం సాయంత్రం పర్యాటకుల సందడి నెలకొంది. వేసవి సెలవుల్లో ఎండ వేడిమితో ఉక్కిరి బిక్కిరి వాతావరణం నెలకొవడంతో పాటు, మధ్యాహ్నం వేళలో అకాల వర్షాలు పడుతుండడంతో పర్యాటకుల సంఖ్య పూర్తిగా పడి పోయింది. దీంతో, ఇన్నాళ్లు వేలవేల బోయిన అరకులోయ పర్యాటక కేంద్రం బుధవారం పర్యాటకుల సందడి నెల కోవడంతో ఒకసారిగా కళకళలాడింది. స్థానిక గిరిజన మ్యూజియం, పద్మావతి ఉద్యానవన కేంద్రం ముఖ ద్వారాల వద్ద పర్యాటకులు సందడి చేశారు. వాతావరణం చల్లబడడంతో పర్యాటకులు తాకిడి మొదలైంది. దీనికి తోడు వేసవి సెలవులు మరికొద్ది రోజుల్లో ముగుస్తుండడంతో వివిధ ప్రాంతాల పర్యటకులు తరలివస్తున్నారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో ఈ ప్రాంతంలోని సందర్శిత ప్రాంతంలో టికెట్ల రూపేణా ఆదాయం సమకూరిందని నిర్వాహకులు తెలిపారు.

జిసిసి మేనేజర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-చింతపల్లి:చింతపల్లి గిరిజన సహకార సంస్థ (జిసిసి) మేనేజర్‌గా చల్లంగి సుగునాదం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పాడేరు డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా, తదుపరి కార్యాలయ సూపరిండెంట్‌గా సేవలందించిన ఆయన పదోన్నతిపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో చింతపల్లి జిసిసి మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వర్తించిన దేవరాజు, అదనపు బాధ్యతలతో మేనేజర్‌గా కొనసాగిన విషయం తెలిసిందే. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుగునాదానికి జిసిసి సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ సూపరింటెండెంట్ మజ్జి రమణమూర్తి, సెల్స్‌మన్ శెట్టి చిన్నబ్బాయి, భారతి పాల్గొన్నారు.

అభినందిస్తున్న సిబ్బంది

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి -అనంతగిరి:అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అనంతగిరి ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని సోమవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్, మండల తహసిల్దార్ మాణిక్యంకు అనంతగిరి పంచాయతీ బారోజోల అనంతగిరి గ్రామ ఉపాది కూలీలు సురేష్‌తో పాటు పలువురు ఫిర్యాదు చేశారు.ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని వారు తెలిపారు. జాబ్ కార్డులో యాడింగ్‌కి అక్రమంగా వెయ్యి రూపాయలు వసూలు చేస్తుందని, కొత్త జాబ్ కార్డుకు 2000 రూపాయలు అవుతుందని నిర్మొహమాటంగా డిమాండ్ చేస్తున్నారన్నారు.

జాతీయ రహదారిపై పశువులతో ప్రమాదాలు

ప్రజాశక్తి-గంగవరం : జాతీయ రహదారిపై పశువుల సంచారం ఎక్కువైంది. పశువులు రోడ్లపైకి వదిలేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మండల కేంద్రమైన గంగవరంలో పశువుల కారణంగా పలురోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గంగవరం గ్రామానికి చెందిన వైద్యా ఆరోగ్యశాఖ ఉద్యోగి ప్రమాదంలో మృతి చెందగా, పంచాయతీరాజ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఓ అధికారి బైక్‌పై నుండి పడిపోవడంతో తలకు గాయమై ఆపరేషన్ జరిగి కోలుకుంటున్నారు. జాతీయ రహదారిని బాగా విస్తరించడంతో ద్విచక్ర వాహనదారులు అతివేగంగా వాహనాలు నడుపుతున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సాయంత్రం సమయంలో పశువులు రోడ్లపైకి రావడంతో ప్రమాదాలు జరుగుతుండగా మరోవైపు వాహనాలు వేగంగా వెళుతూ ఢీ కొట్టుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. గత జనవరి నుండి ఈ నెల వరకు దాదాపు జాతీయ రహదారిలో 16 రోడ్డు ప్రమాదాలు జరిగినట్టు తెలుస్తోంది. వేర్వేరు ప్రమాదాల్లో సుమారు పదిమంది వరకూ ప్రాణాలు కోల్పోయారు. వేసవి కావడంతో రైతులు పశువులను వదిలేయడంతో అవి రోడ్లపైనే తిష్ట వేస్తున్నాయి. జాతీయ రహదారిపై వాహనాలు నియంత్రించేందుకు సంబంధిత అధికారులు కూడా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జాతీయ రహదారిపై ఉన్న పశువులు

మహానాడుకు తరలివెళ్లిన టిడిపి నాయకులు

రంపచోడవరం నుంచి బయలుదేరిన టిడిపి నాయకులు

రాజఒమ్మంగి మండలం నుంచి బయలుదేరిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - రంపచోడవరం : కడప జిల్లాలో ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు జరిగే మహానాడు సభకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ఆధ్వర్యంలో రంపచోడవరం నుండి ప్రత్యేకబస్సుల్లో పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.

రాజవొమ్మంగి: కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం చెర్లోపల్లి పరిసర ప్రాంతాల్లో మంగళవారం నుంచి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టిడిపి మహానాడుకు టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శివరామ చంద్రరాజు, గణజాల తాతారావు, లోతా లక్ష్మణరావు ముప్పన డింబకేశ్వరరావు, గంగాధర్, సత్తిబాబు ఎం.మోహన్‌కుమార్ తదితరులు సోమవారం ఆర్టిసి బస్సుల్లో తరలివెళ్లారు.

ముంపు బాధితులకు రీవాల్యుయేషన్ చేయాలి

ప్రజాశక్తి - విఆర్‌పురం: మండలంలో చిన్నమట్టపల్లి పంచాయతీ గుండుగూడెం, చింతరేగుపల్లి గ్రామాల్లో పోలవరం బాధితులకు సంబంధించి రీవాల్యుయేషన ప్రక్రియ సాగించాలని సర్పంచ్ పిట్ట రామారావు పీసా కమిటీ ఉపాధ్యక్షుడు కోటం జయరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇంటికోతలు పెట్టిన అధికారులు వేల్యూయేషన్ వేసేటప్పుడు చాలా తక్కువ వ్యాల్యూయేషన్ వేశారని ఎక్కడ లోపం జరుగుతుందో తెలియక బాధితులు ఆందోళన చెందుతున్నార న్నారు. తాటాకు ఇళ్లకు ఒకలా, రేకులషెడ్డుకు ఒకలా, పక్కా భవనం అయితే ఒకలాగా పెంకుటిల్లు అయితే ఒకలాగా అధికారులు వాల్యూయేషన్ వేశారన్నారు. ఇప్పటికైనా రీవాల్యుయేషన్ సరిగ్గా చేసి ప్రతి ఒక్క నిర్వాసితుడికి నష్టం కలగకుండా చూడాలని ప్రభుత్వ అధికారులను కోరారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించాలి

తహశీల్దార్ రామకృష్ణ

ప్రజాశక్తి - రంపచోడవరం : జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మండలంలో ఆక్రమణలు తొలగించడానికి చర్యలు చేపట్టామని తహశీల్దార్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా మొదట రంపచోడవరం మండలంలో సుమారు 389 ఆక్రమణలను ఆర్‌అండ్ బి రోడ్డు ఇరుపక్కల గుర్తించి, గత నెలలో ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశామన్నారు. ఆక్రమణలు మొత్తం కూడా అభ్యంతరకరమగుటచే వాటిని 48 గంటల్లో తొలగించాల్సిందిగా సెక్షన్-6 ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఆక్రమణదారులు స్వయంగా ఆక్రమణలను తొలగించాలని లేనిపక్షంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో తొలగిస్తామని హెచ్చరించారు.

గిరిజన సంక్షేమానికి పెద్దపీట

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి -పాడేరు : జిల్లాలోని గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పెద్దపీట వేస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులు, 22 మండలాల ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, గిరిజన దర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్-2025 పథకం పక్కాగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహిస్తున్న కార్యక్రమంపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. గిరిజనులకు ఆధార్, ఆయుష్మాన్ భారత్, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్, జన్ ధన్ ఖాతాలు తప్పనిసరిగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అటవీ హక్కులు, వన్ ధన్, హౌసింగ్, రహదారులు తదితర పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత పథకాల పంపిణీలో అంతరాలు ఉన్న పివిటిజి నివాసాలు, గిరిజన గ్రామాలను గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, మండలాల వారీగా సూక్ష్మ ప్రణాళికలు సిద్ధం చేసి రియల్ టైం లో లబ్ధి పొందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

యోగా రిజిస్ట్రేషన్లు నమోదు చేయించండి

ప్రజాశక్తి పాడేరు : జిల్లాలోని ప్రతి మండలం నుండి కనీసం 20 వేల మంది యోగ సాధనలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులు, 22 మండలాల ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలం నుండి రెండు వందల మంది శిక్షకులు రిజిస్ట్రేషన్ కావాలని, యోగ అభ్యాసకులను గుర్తించి వారిని ట్రైనర్లు గా నమోదు చేయాలని సూచించారు. మాస్టర్ ట్రైనీలకు నేటితో శిక్షణ ముగిసినందున ఆయా మాస్టర్ ట్రైనీలు మంగళవారం నుండి ట్రైనీలకు శిక్షణ అందించాలన్నారు. 3,168 మంది ట్రైనీలు అవసరం కాగా ఇప్పటివరకు 2,468 మంది మాత్రమె నమోదు అయ్యారని, మిగిలిన వారిని గుర్తించి రేపు ఉదయానికి నమోదు చేయించి శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. 4,32,545 మంది ప్రజల భాగస్వామ్యం నిర్దేశించగా ఇప్పటివరకు 36,532 మంది మాత్రమె నమోదు అయ్యారని తెలిపారు. సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో మే 26 నుండి 30 వరకు, మండల స్థాయిలో జూన్ 02 నుండి 07 వరకు, జిల్లా స్థాయిలో జూన్ 09 నుండి 14 వరకు యోగా పోటీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్రలో భాగంగా ఐటిడిఎ కార్యాలయంలో ఉన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మంగళవారం యోగాంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ ఇంచార్జ్ పిఒ, సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ తెలిపారు.

ఈ సమావేశాల్లో డిఆర్ఒ కె..పద్మలత, ఎస్‌డిసి ఎంవిఎస్ లోకేశ్వరరావు, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు ఎస్‌బిఎస్ నంద్, ఎ.రమేష్ కుమార్ రావు, కె.అప్పారావు, ఐసిడిఎస్, డ్వామా పిడిలు ఎన్ సూర్యలక్ష్మి, డివి విద్యాసాగర్, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, సిపిఒ ఎస్ఎస్ఆర్ కే.పట్నాయిక్, డిపిఒ లవరాజు, ఎపిసి స్వామి నాయుడు జివిస్ డబ్ల్యుఎస్ నోడల్ అధికారి పిఎస్ కుమార్, వర్చువల్ విధానంలో మూడు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు ఎంజె అభిషేక్ గౌడ, కే. సింహాచలం, అపూర్వ భరత్, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న పీసా కమిటీ ఉపాధ్యక్షుడు మోహన్ తదితరులు

చురుగ్గా అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు

ప్రజాశక్తి - కొయ్యూరు : కొయ్యూరు మండలం ఎం.మాకవరం పంచాయతీ పనసలపాడులో అంగన్‌వాడి భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. సర్పంచ్ కోడా చింతపల్లి రాజుబాబు, పీసా కమిటి ఉపాధ్యక్షుడు పి.మోహన్, వార్డు సభ్యులు సోమవారం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలన్నారు.

ఆదిత్య కళాశాల విద్యార్థులతో ఎయూ రిజిస్ట్రార్ ధనంజయరావు

ఎయూ డిగ్రీ పరీక్షల్లో 'ఆదిత్య' విద్యార్థులకు ర్యాంకుల పంట

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఆదిత్య డిగ్రీ కళాశాల విశాఖపట్నం విద్యార్థులు ఆంధ్రా యూనివర్శిటీ డిగ్రీ కోర్సుకు సంబంధించి వివిధ విభాగాల్లో యూనివర్శిటీ ఫలితాల్లో 1, 2, 3 ర్యాంకులతో పాటు మొత్తం 12 ర్యాంకులను కైవసం చేసుకున్నారు. బిసిఎ విభాగం నుండి దున్నా ధనలక్ష్మి 1వ ర్యాంక్ (9.53 సిజిపిఎ), పావని 2వ ర్యాంక్ (9.51 సిజిపిఏ), పెన్మత్స క్యాతిశ్రీ 2వ ర్యాంక్ (9.51 సిజిపిఏ), బొడువు శిరీష 3వ ర్యాంక్ (9.50 సిజిపిఏ), గంగు రిపిక 3వ ర్యాంక్ (9.50 సిజిపిఎ)ను మొదటి మూడు స్థానాలు ఆదిత్య డిగ్రీ బిసిఎ విద్యార్థులు కైవసం చేసుకోగా, బిబిఎ విభాగం సంతనదు కోరిపోలు మహిత 2వ ర్యాంకు (9.04 సిజిపిఏ), వానపల్లి మౌనిక 3వ ర్యాంక్ (9.1 సిజిపిఎ), గుండ్రు వెంకటసాయికీర్తి 3వ ర్యాంక్ (9.0 సిజిపిఏ), బిఎస్సి.విభాగం నుండి మండల యమున 1వ ర్యాంక్ (9.74 సిజిపిఎ), సత్తి మోనిక విషాల్ 3వ ర్యాంక్ (9.72 సిజిపిఎ), బి.కామ్ విభాగం నుండి పల్లేటి పల్లవి 3వ ర్యాంక్ (8.96 సిజిపిఏ), ప్రెసింగ్ హరిప్రియ 2వ ర్యాంక్ (8.96 సిజిపిఏ) మొత్తంగా బిసిఎ విభాగంలో 5 ర్యాంకులు, బిబిఎ విభాగంలో 3 ర్యాంకులు, బిఎస్సి విభాగంలో 2 ర్యాంకులు, బికాం విభాగంలో 2 ర్యాంకులు కైవసం చేసుకున్నారు. యూనివర్శిటీ పరీక్షలో అత్యధిక ర్యాంకులను సాధించిన ఆదిత్యడిగ్రీ విద్యార్థులను, కళాశాల యాజమాన్యాన్ని ఆంధ్రాయూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనంజయరావు ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ సుగుణరెడ్డి విద్యార్థులను అభినందించారు.

త్వరితగతిన వైద్యకళాశాల నిర్మాణం పూర్తి చేయండి

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజశర్మ

కళాశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడుతున్న అజశర్మ, సురేంద్ర

ప్రజాశక్తి-పాడేరు టౌన్: మెడికల్ కాలేజీ నిర్మాణాలు త్వరితగతిని పూర్తి చేసి, విద్యార్థుల సంఖ్య పెంపుకు అనుమతులివ్వాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజశర్మ, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర కోరారు. సోమవారం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్యర్యంలో పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజీని పరిశీలించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలతను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసి ఈ ఏడాదినుండే కాలేజీలో 100 మంది విద్యార్థులు చదువుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళాశాలలోని ఆయా క్యాడర్లలో 180 పోస్టులకు గాను కేవలం 79 పోస్టులను మాత్రమే భర్తీ చేశారన్నారు. దీంతో కళాశాల నిర్వహణతో పాటు తరగతులు నిర్వహించడం కష్టంగా ఉన్నాయని తక్షణమే మెడికల్ కాలేజీలో ఖాళీ పోస్టులన్నిటిని భర్తీ చేసి పూర్తి స్థాయిలో కళాశాలను నడిపేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన

యోగా చేయిస్తున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి-చింతపల్లి: చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయభారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యోగా ఆసనాలు విద్యార్థులలో మానసిక ఉల్లాసం, ఏకాగ్రత, శారీరక ఆరోగ్యం పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్ పాత్రుడు, ఎన్ఎస్ఎస్ పిఓ వి.ఈశ్వర్, కె.పూర్ణరావు, కె. రవీంద్రబాబు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

విమ్స్‌లో వైద్యుల పోస్టులు భర్తీకి 29న వాక్ఇన్ ఇంటర్వ్యూ

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో 28 అసిస్టెంట్ ప్రొఫెసర్ వైద్యుల ఉద్యోగాల భర్తీకి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ జారీ చేసిందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఎటువంటి రాత పరీక్ష లేకుండా, కేవలం ఉత్తీర్ణత శాతం అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ బట్టి ఉద్యోగాలను భర్తీ చేస్తారన్నారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న 28 వైద్యపోస్టుల భర్తీకు అర్హత కలిగిన వైద్యులు నేరుగా హాజరు కావచ్చన్నారు. స్పెషలిస్ట్ వైద్యులకు రూ.92వేలు, సూపర్ స్పెషాలిటీ వైద్యులకు రూ రూ.1.60లక్షల నెలసరి వేతనంతో నియామకాలు చేపడతారన్నారు. ఈనెల 29న ఉదయం 10గంటల నుంచి హనుమంతవాక దరి విమ్స్ ఆస్పత్రిలో ప్రారంభమయ్యే వాక్ఇన్ ఇంటర్వ్యూకు ఆసక్తిగల వైద్యులు తమ ఉత్తీర్ణత పత్రాలతో పాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కులధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్‌కార్డుతో హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు http://dme.ap.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

ఖాళీల వివరాలు

అనస్తీషియా-10, న్యూరో సర్జరీ-3, కార్డియాలజీ-2, ఎమర్జెన్సీ మెడిసిన్-2, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ (మెడికల్)-3, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ-1, మెడికల్ ఆంకాలజీ-1, ప్లాస్టిక్ సర్జరీ-1, ఎండోక్రైనాలజీ-1, పల్మనాలజీ-1, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ-1, జనరల్ మెడిసిన్ -2 మొత్తం 28 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు వెల్లడించారు.

బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-చింతపల్లి:మండలంలోని చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని బయలుకించంగి గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు, మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి.

వివరాల్లోకి వెళితే, పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ (నడింవాడ) గుండాలగరువు గ్రామానికి చెందిన తెరవాడ బాబురావు, ఆయన భార్య పుష్పవతి ద్విచక్రవాహనంపై చింతపల్లి గ్రామంలో జరిగే శుభకార్యానికి వెళ్తున్నారు. వారు బయలుకించంగి గ్రామానికి చేరుకున్న సమయంలో ఓ వ్యక్తి ఆటో నుంచి దిగి వీధి దాటుతున్న ఆయనను గమనించక బైకు అదుపు తప్పి ఢీకొట్టింది. ఈ సంఘటనలో బోజ్జయ్య కాలు విరిగినట్లు సమాచారం, బాబురావుకు స్వల్ప గాయాలు అయ్యాయి. 108 వాహనంలో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన బాధితుడిని మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గాజువాక వాసికి అంతర్జాతీయ పురస్కారం

ప్రజాశక్తి- గాజువాక : పెదగంట్యాడ మండలం, సీతానగరం గ్రామానికి చెందిన నమ్మి బాబూరావుకు మల్టీ టాలెంటెడ్ విభాగంలో అంతర్జాతీయ ఆర్యభట్ట పురస్కార వరించింది. ఆర్యభట్ట కల్చరల్ సంస్థ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా 16 దేశాలకు చెందిన వివిధ రంగాల ప్రముఖులను గుర్తించి పురస్కారాలను ప్రదానం చేయగా, నమ్మి బాబూరావుకు బాడీ బిల్డింగ్, కుంగ్‌ఫూ, కరాటే, యోగాలో 1996 నుంచి నిర్విరామంగా శ్రమిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సొంతం చేసుకోవడాన్ని గుర్తిస్తూ మల్టీ టాలెంటెడ్ విభాగంలో అంతర్జాతీయ పురస్కారానికి ఎంపిక చేసి అందజేశారు. బెంగళూరులో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో కర్ణాటక లా కమిషన్ చైర్మన్ డాక్టర్ అశోక్ బి.హించిగేరి, కర్ణాటక సాహిత్య పరిషత్ ప్రెసిడెంట్ డాక్టర్ మహేష్ జోషి, ఆర్యభట్ట కల్చరల్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ హెచ్ఎల్ఎన్. రావు, తెలుగు హీరో రాంకీ, కన్నడ డైరెక్టర్ క్రాంతిప్రసాద్, సాయిమారుతి కనస్ట్రక్షన్స్ ప్రసాద్, బసవరాజు నుంచి అవార్డును స్వీకరించారు.

తిరువూరులో ఒకేచోట కాలనీ నిర్మించాలి

ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు ఇవ్వాలి

వి.ఆర్.పురం అంబేద్కర్ కాలనీ వాసుల వినతి

పిఒ అపూర్వభరత్‌కి వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

ప్రజాశక్తి - వి.ఆర్.పురం: మండలం వడ్డిగూడెం పంచాయతీ, వి.ఆర్.పురం అంబేద్కర్ కాలనీవాసులు చింతూరు డివిజన్ ఆర్ అండ్ఆర్ అధికారి, ఐటిడిఎ పిఒ అపూర్వభరత్‌ని చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో ఆర్అండ్ఆర్ పిడిఎఫ్ కమిటి ఆధ్వర్యంలో ఆర్అండ్ఆర్ అధికారికి వినతిపత్రం అందించారు కమిటి సభ్యులతో మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీలో సుమారుగా 100 పిడిఎఫ్ దళిత కుటుంబాలు మొదటి కాంటూర్‌లో పోలవరం ముంపునకు గురవుతున్నామని, అంబేద్కర్ కాలనీ వారికే కృష్ణా జిల్లా తిరువూరు పరిధిలో నిర్వాసిత కాలనీ ఒకేచోట నిర్మించి ఇవ్వాలని ఆర్అండ్ఆర్ అధికారికి తెలిపారు. పిల్లలు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని చదువుకున్న వారికి ఉపాధి చూపించాలని, సొంతంగా ఇంటిని నిర్మించుకొనే వారికి 6లక్షలు పైనే ఇంటి నిర్మాణ ఖర్చు ఇవ్వాలని పిఒ అపూర్వభరత్‌కి విజ్ఞప్తి చేశామన్నారు. సానుకూలంగా స్పందించిన పిఒ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. విఆర్‌పురం జెడ్‌పిటిసి వల్ల రంగారెడ్డి, అంబేద్కర్ కాలనీ పిడిఎఫ్ కమిటి సభ్యులు అల్లాడి అచ్చిరాజు, యడ్ల శ్రీరామ్ మూర్తి, బండి శ్రీనివాస్, యడ్ల జయరాజు, మాచర్ల వేణు, రాము, కృష్ణ, కల్పన్, వెంకట్ కాలనీవాసులు పాల్గొన్నారు.

బచ్చులూరులో కార్డన్ అండ్ సెర్చ్

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ శివకుమార్

ప్రజాశక్తి - మోతుగూడెం : జిల్లా ఎస్పీ అమిత్‌బర్దర్, చింతూరు అడిషనల్ ఎస్పి పంకజ్‌కుమార్‌మీనా, రంపచోడవరం ఒఎస్‌డి జగదీష్ ఆడహల్లి ఆదేశాల మేరకు డొంకరాయి ఎస్సై శివకుమార్ వారి సిబ్బందితో, సిఆర్‌పిఎఫ్ పోలీసులు, యాంటీ నక్సల్ స్క్వాడ్ పోలీసులతో బచ్చులూరు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ సోమవారం నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలు అరికట్టడానికై ముందస్తు చర్యల్లో భాగంగా ఆపరేషన్ నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో ఇళ్ల మొత్తం క్షుణ్ణంగా పరిశీలించి, గ్రామంలో నివసిస్తున్న వారి వివరాలు, గంజాయి కేసులో అరెస్ట్ కాబడిన వారి వివరాలు సేకరించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరూ గంజాయి జోలికి పోకూడదన్నారు. గంజాయి కేసులో ఇరుక్కుంటే కుటుంబం అస్తవ్యస్తంగా తయారవుతుందని, కుటుంబానికి సమాజంలో గౌరవం దక్కదని అన్నారు. ఒకసారి గంజాయి కేసులో ఇరుక్కుంటే రౌడీషీట్ కూడా ఓపెన్ చేసే అవకాశం ఉందని తెలిపారు. మావోయిస్టులకు ఎటువంటి సహకారం అందించకూడదని వారికి సహాయ సహకారాలు అందిస్తే ఉపా చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

త్వరితగతిన పనులను పూర్తి చేయాలి

విఎంఆర్‌డిఎ, గురజాడ కళాక్షేత్రం పరిశీలిస్తున్న కమిషనర్ కెఎస్.విశ్వనాథన్

ప్రజాశక్తి- ఎంవిపికాలనీ : విఎంఆర్‌డిఎ బాలల ప్రాంగణం, గురజాడ కళాక్షేత్రంలో విఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్.విశ్వనాథన్ సోమవారం పర్యటించారు. ప్రస్తుతం జరుగుతున్న మరమత్తు, నిర్వహణ పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.గుత్తేదారుకు తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో కార్యదర్శి మురళీకృష్ణ, పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్, కార్యనిర్వాహక ఇంజినీర్లు రామరాజు, దుర్గా ప్రసాద్, పరిపాలనాధికారి హేమంత్ పాల్గొన్నారు.

టెలివిజన్ అమ్మకాల్లో రూ.1000 కోట్లు చేరుకున్న శాంసంగ్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్ బ్రాండ్ అయిన శాంసంగ్ 2024 క్యాలెండర్‌లో 1000 కోట్ల అమ్మకాలను అధిగమించిందని శాంసంగ్ ఇండియా విజువల్ డిస్ప్లే బిజినెస్ డైరెక్టర్ వివేక్ అన్నారు. 2025లో ఇప్పటివరకూ విజన్ ఏఐ ఆధారిత టెలివిజన్లను తమ సంస్థ ప్రవేశపెట్టిందని నియోక్యూ ఎల్ఈడి 8కె, ఓఎల్ఈడి, క్యూఎల్ఈడి, వంటి విభాగాల్లో 40 కంటే ఎక్కువ మోడళ్లను ప్రవేశ పెట్టామని ఈ నూతన శ్రేణితో అమ్మకాలు మరింత పెరిగాయన్నారు. అదేవిధంగా ఈ అమ్మకాలలో అత్యధికంగా 43 అంగుళాల టీవీలు ఎక్కువగా వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు అంతే కాకుండా ఏఐ అప్‌స్కేలింగ్ ప్రో, గ్లేర్-ఫ్రీ వ్యూయింగ్ మరియు జనరేటివ్ ఆర్ట్ వాల్‌పేపర్‌ల వంటి ఆవిష్కరణలను కూడా విజన్ ఏఐ ఆధారిత టివిలు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయన్నారు.

మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-పాడేరు టౌన్: టిడిపి పాడేరు నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కడపలో జరిగే రాష్ట్రస్థాయి టిడిపి మహానాడు కార్యక్రమానికి సోమవారం భారీగా బయలుదేరారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు టిడిపి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాలతో నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు తరలి వెళ్లాయన్నారు. ఈ నెల 27నుంచి 29 వరకూ మూడు రోజులపాటు జరిగే ఈ మహానాడు కార్యక్రమానికి పాల్గొనేందుకు సుమారు 150 మంది బస్సులో బయలుదేరి వెళుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన వారిలో టిడిపి నాయకులు గంగ పూజారి శివకుమార్, డి.వెంకటరమణ(బుజ్జి), లకే పార్వతమ్మ, బుద్ధ జ్యోతి కిరణ్, రొబ్బి రాము, కూడి రామనాయుడు, పారిజాతం, అప్పలకొండ, రాజేష్ బాబు, రవి, వెంకటేశ్వర్లు, సింహాచలం బుజ్జన్న, కొండబాబు, ఉన్నారు.

గిరిజన యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ

యువతకు కిట్లు అందజేస్తున్న సర్పంచ్ కోములు

ప్రజాశక్తి-డుంబ్రిగుడ:మండలంలోని కొర్రాయిలో సర్పంచ్ కోములు గ్రామ యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలతో శారీరక, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బికె నాయుడు పాల్గొన్నారు.

కంటి వైద్యపరీక్షలు

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-పెదబయలు:స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం వైద్యాధికారి గొర్లె నిఖిల్ ఆధ్వర్యంలో గోమంగి పిహెచ్‌సి పరిధిలో కంటి పరీక్ష లు నిర్వహించారు. కంటి ఆపరేషన్స్ నిర్వహించడానికి విజయనగరంలో ఆసుపత్రికి తరలించడం జరిగిందని వైద్యాధికారి నిఖిల్ తెలిపారు

మన్యంలో భారీ వర్షం

ప్రజాశక్తి జిమాడుగుల :మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. జనజీవనం స్తంభించింది. ద్విచక్ర వాహనదారులు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

కొయ్యూరు: మండలంలో సోమవారం కుండపోత వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకూ వాతావరణం పొడిగా ఉంది. సుమారు మూడున్నర గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దట్టమైన మేఘాలు అలుముకుని, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. సుమారు గంట సేపు ఏకధాటిగా వర్షం కురవడంతో చెరువులు, కొండవాగులు పొంగే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి.కిషోర్‌వర్మ సూచించారు.

వెలుగు హెచ్ఆర్ ఐబిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రంపచోడవరం : వెలుగులో పనిచేస్తున్న సంఘ సభ్యుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, పుస్తకాల కొనుగోలు కోసం ఒత్తిడి చేస్తున్న వెలుగు హెచ్ఆర్ ఐబి రాధ అపర్ణపై చర్యలు తీసుకోవాలని సిపిఎం ప్రాంతీయ కమిటి కన్వీనర్ మట్ల వాణిశ్రీ సోమవారం డిమాండ్ చేశారు. ఖరీదైన చీరలు బహుమతిగా ఇచ్చి వెలుగు నిధులను దుర్వినియోగం చేశారని, ఐటిడిఎ పిఒను పక్కదారి పట్టిస్తూ వెలుగు సిబ్బందిపై ఒత్తిడి చేస్తున్నారని దుయ్యబట్టారు. సంఘటనపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని గతంలో పెదపూడి మండలంలో ఎపిఎంగా పనిచేసిన కాలంలో అనేక అవినీతి ఆరోపణలకు పాల్పడి చర్యలకు గురై పనిష్మెంట్ మీద ఇక్కడికి వచ్చి రంపచోడవరం వెలుగు కార్యాలయంలో హెచ్ఆర్ ఐబి హోదాలో అవినీతికి పాల్పడుతున్నారన్నారు. మార్చి 8వ తేదీన మెప్పు కోసం వెలుగు నిధుల నుండి కొంతమందికి ఖరీదైన చీరలు కొనుగోలు చేసి బహుమతులు ఇచ్చి అవినీతికి పాల్పడ్డారన్నారు. రంపచోడవరం మారేడుమిల్లి మండలాల్లో కూడా జీడిపిక్కల కొనుగోలులో అవినీతికి పాల్పడినట్లు విచారణలో తేలినప్పటికీ, చర్యలు లేకుండా అధికారులను మేనేజ్ చేసుకున్నారని ఆరోపించారు. వెలుగు నిధులను పక్కదారి పట్టిస్తున్నారని, శిక్ష పడిన వారికి హెచ్ఆర్ ఐబి హోదాలోఎలా కొనసాగిస్తారని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆమె మీద వస్తున్న ఆరోపణల మీద విచారణ జరిపి చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి - ఇరువురికి తీవ్ర గాయాలు

గాయపడిన విజయకుమార్

ప్రజాశక్తి- రాజవొమ్మంగి: మండలంలోని ఎబికాలనీ కొమరాపురం గ్రామాల మధ్య సోమవారం సాయంత్రం రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ కొట్టిన సంఘటనలో చికిలింత గ్రామానికి చెందిన పాకల లోవరాజు (40) అక్కడికక్కడే మృతి చెందగా, జడ్డంగి గ్రామానికి చెందిన జిల్లావాణి విలేఖరి ముడుసు విజయ్‌కుమార్, చికెన్ఎంత గ్రామానికి చెందిన వీర్రాజు తీవ్రంగా గాయపడ్డారు. జడ్డంగి ఎస్ఐ చిన్నబాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జడ్డంగి నుండి ముడుసు విజయ్‌కుమార్ తన పిన్నిని వాతంగి తీసుకు వెళ్లి తిరిగి జడ్డంగి వైపు వస్తున్నాడు. జడ్డంగి నుండి చికిలింతకి బైక్‌పై చికిలింతకు చెందిన పాకల లోవరాజు, కొచ్చా వీర్రాజు వెళుతున్నారు. ఎబికాలనీ, కొమరాపురం మధ్య రెండు బైక్‌లు ఢీ కొన్నాయి. విజయ్‌కుమార్, కొచ్చా వీర్రాజును జడ్డంగి పిహెచ్‌సికి అంబులెన్సులో తరలించారు. పిహెచ్‌సి వైద్యాధికారి నాగార్జున, స్టాఫ్‌నర్స్ సత్యవేణి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఏలేశ్వరం తరలించారు. లోవరాజు మృతదేహాన్ని అడ్డతీగలకు పోస్ట్‌మార్టమ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాధితులను వైసిపి మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు బారంగి అనుదీప్, ఉపాధ్యాయులు దూడ సాంబయ్య, యువకులు పరామర్శించారు.

ఆర్టిస్టుల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం పోర్టు అథారిటీ పరిధిలో ఉన్న గోడల మీద కళారూపాలు (బొమ్మలు) వేసిన ఆర్టిస్టులకు కెసిఎస్ కన్స్ట్రక్షన్స్ యాజమాన్యం బకాయి ఉన్న రూ.11 లక్షలు తక్షణమే చెల్లించాలని సిఐటియు జగదాంబ జోన్ ఉపాధ్యక్షులు వై.రాజు డిమాండ్ చేశారు. సీహార్స్ జంక్షన్లో ఉన్న పోర్ట్ అథారిటీ కార్యాలయం ఎదుట సోమవారం సిఐటియు జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, పోర్టు అథారిటీ పరిధిలో ఉన్న గోడల మీద కళారూపాలు (బొమ్మలు) వేసే పనికి కెసిఎస్ కనస్ట్రక్షన్ సంస్థ యజమాని కంఠం చంద్రశేఖర్ కాంట్రాక్టుకు తీసుకున్నారని, ఈ పని పూర్తి చేయడానికి రాజు ఆర్ట్స్ 10 మంది ఆర్టిస్టులను సుమారు ఏడాది పాటు ఉపయోగించుకొని, బొమ్మలు వేసే పనులను పూర్తి చేశారని తెలిపారు. ఒక లక్షా 75 వేల చదరపు అడుగుల పనులకు అడ్వాన్స్ పోను రూ.11 లక్షలు లేబర్ ఛార్జి చెల్లించాల్సి ఉందని, దాదాపు 5 నెలలు గడిచినప్పటికీ ఆర్టిస్టులకు లేబర్ ఛార్జీలు అందక వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పోర్టు అథారిటీ చైర్మన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు. సంబంధిత పోర్టు అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై ఆర్టిస్టులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పోర్టు అధికారులు వెంటనే స్పందించి ఆర్టిస్టులకు లేబర్ చార్జీలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, కె.చంద్రశేఖర్, ఆర్టిస్టులు పాల్గొన్నారు.